క్లుప్తంగా

ఆసుపత్రి తనిఖీ



ఓపీ వివరాలు తెలుసుకుంటున్న డీసీహెచ్ఎస్ జఫ్రుల్లా

పాణ్యం: మండల కేంద్రం పాణ్యం సీహెచ్‌సీని శుక్రవారం నంద్యాల జిల్లా డీసీహెచ్ఎస్ జఫ్రుల్లా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. సాధారణ కాన్పులు, సిజేరిన్, రక్త పరీక్షలు, ఎన్‌టీఆర్ ఆరోగ్య సేవలు తదితర వివరాలను డాక్టర్లు రోహిలాను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి పరిసరాలను పరిశీలించిన జఫ్రుల్లా శుభ్రత పాటించాలని సూచించారు.

హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ



విద్యార్థులకు దుప్పట్లు అందజేస్తున్న రమేష్

కోడుమూరు రూరల్ : మండలంలోని లద్దగిరి బీసీ బాలుర హాస్టల్-1,2 విద్యార్థులకు శుక్రవారం హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రమేష్ దుప్పట్లు పంపిణీ చేశారు.మొత్తం 405మంది విద్యార్థులకుగాను 380మందికి దుప్పట్లు అందజేశామని, మిగిలినవారికి ఒకటి రెండు రోజుల్లో ఇస్తామని ఈ సందర్భంగా రమేష్ చెప్పారు.

సమస్యలు పరిష్కరించాలి

కల్లూరు: 108 అంబులెన్స్ సర్వీస్‌లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు సుదీర్ఘ కాలంగా అపరిష్కృత సమస్యలను పరిష్కారించాలని కోరుతూ శుక్రవారం తహసీల్దార్ ఆంజనేయులుకు సిబ్బంది వినతిపత్రం అందజేశారు.తమ సమస్యలను ప్రభుత్వం పట్టించుకోనందున తప్పనిసరి పరిస్థితుల్లో ఈ నెల 25 నుంచి సమ్మె చేపడుతున్నామని 108 ఉద్యోగులు తెలిపారు.

ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోండి



గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీడీఓ నాగశేషాచలరెడ్డి

కల్లూరు: జాబ్ కార్డు ఉన్న కూలీలు ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ నాగశేషాచలరెడ్డి సూచించారు. మండల పరిధిలోని చిన్నటేకూరులో నిర్వహించిన గ్రామసభలో ఎంపీడీఓ మాట్లాడారు. ఉపాధి పనులు కల్పించి వలసలు నివారించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మన్న, ఎంపీటీసీ సామన్న తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థిని



ఎన్. లోహిత

కల్లూరు: మండల పరిధిలోని ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థిని వెయిట్ లిఫ్టింగ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యింది. ఇంటర్ విద్యార్థిని లోహిత జిల్లాస్థాయి పోటీలలో ప్రతిభచాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యిందని ప్రిన్సిపాల్ ఈరన్న రావు తెలిపారు. కృష్ణ జిల్లా గుడివాడలో ఈ నెల16 నుంచి 18వరకు జరగనున్న వెయిట్ లిఫ్టింగ్ అండర్-19 విభాగంలో లోహిత పాల్గొంటున్నట్లు చెప్పారు.

వాల్మీకుల వనభోజనాలకు ఏర్పాట్లు



కరపత్రాలను విడుదల చేస్తున్న నాయకులు

కర్నూలు (అర్బన్): వాల్మీకి/బోయల కార్తీక మాస వనభోజన కార్యక్రమాలను ఈనెల 24న స్థానిక బళ్లారి రోడ్డులోని సెయింట్ క్లారెట్ స్కూల్ పక్కన ఉన్న వెంకటనాయుడు ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆ సంఘాల నాయకులు తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో వనభోజనాలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. వాల్మీకి సంఘాల నాయకులు తలారి కృష్ణనాయుడు, బేతం కృష్ణుడు, మహర్షి రమణ, మండ్ల శేఖర్ పాల్గొన్నారు.

18న కలెక్టరేట్ ముట్టడికి

కర్నూలు(సెంట్రల్): పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ ఈ నెల 18వ తేదీన కలెక్టరేట్‌ను ముట్టడించనున్నట్లు సీపీఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి తెలిపారు. నగరంలోని అన్ని వార్డుల నుంచి పెద్దఎత్తున ప్రజలు తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ హాజరు కానున్నట్లు చెప్పారు. ఈ మేరకు శుక్రవారం ఆటో మైకు ద్వారా సదాశివ నగర్, గీతాముఖర్జీ నగర్, రాజీవ్ గృహ కల్ప తదితర ప్రాంతాల్లో నాయకులు ప్రచారం చేశారు.



భృంగీశ్వర ఆలయంలో శివలింగ ఆకారంలో దీపాలు వెలగించిన భక్తులు



స్వామివారికి అభిషేకం చేస్తున్న భక్తులు



శివుడికి అభిషేకం చేస్తున్న విజయభారతి



స్వాముల వారికి పల్లకీ సేవ చేస్తున్న ఆలయ అధికారులు

కార్తీకం... ఆధ్యాత్మిక శోభితం

- భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు
- స్వామవారిని దర్శించుకుని దీపాలు వెలగించిన మహిళలు

కార్తీక పౌర్ణమి శుక్రవారం శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ప్రత్యేకించి ఓర్వకల్లు మండలంలోని కాల్వబుగ్గ క్షేత్రం, పాణ్యం మండలంలోని శ్రీవల్లి సుబ్రమణ్యేశ్వరస్వామి, గడివేముల మండలంలోని దుర్గాభోగేశ్వరాలయానికి భక్తులు తరలివచ్చారు. దీంతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. మహిళలు కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు.

ఓర్వకల్లు: మండలంలోని కాల్వబుగ్గ క్షేత్రంలో వెలసిన బుగ్గరామేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. కార్తీక పౌర్ణమి శుక్రవారం భక్తులు స్వాముల వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చిన భక్తులు స్థానిక పుష్కరణిలలో పవిత్ర స్నానాలు ఆచరించి స్వాముల వారికి అభిషేకం, అర్చనలు చేశారు. అర్చకులు లక్ష్మినారాయణ శర్మ, నరసింహశర్మ ఆధ్వర్యంలో స్వామి, అమ్మవార్లకు అభిషకాధి, కుంకుమార్చనలతో విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

భక్తి శ్రద్ధల మధ్య లక్షదీపోత్సవం

బుగ్గరామేశ్వర స్వామి సన్నిధిలో లక్షదీపోత్సవం దేదీప్యమానంగా సాగింది. సాయంత్రం మండల మహిళ సమాఖ్య గౌరవ సలహాదారురాలు విజయభారతి ఆధ్వర్యంలో లక్ష దీపోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముందుగా విజయభారతి అఖండ జ్యోతిని వెలిగించారు. మహిళలు ప్రమిదలలో నూనె పోసి,



లక్ష దీపోత్సవంలో పాల్గొన్న మహిళలు

దీపపు ఒత్తులను తయారు చేసి లక్షదీపాలను వెలిగించారు. ఓం నమః శివాయ నామం మారుమోగింది.

స్వాములవారికి పల్లకీ సేవ

కార్తీక పౌర్ణమి సందర్భంగా ఈఓ మద్దిలేటి ఆధ్వర్యంలో బుగ్గరామేశ్వర స్వామికి పల్లకీ సేవ నిర్వహించారు. ఏడవ అదనపు జిల్లా జడ్జి భూపాల్‌రెడ్డి, నంద్యాల జిల్లా డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ భాస్కర్ నాయుడు దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

జీవేశ్వరస్వామి సన్నిధిలో...

మండల కేంద్రం ఓర్వకల్లు గ్రామంలో వెలసిన జీవేశ్వరస్వామి సన్నిధిలో కార్తీక పౌర్ణమి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖా కార్యనిర్వాహకుడు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడకలకు టీటీడీ ధర్మకర్త మండలి సభ్యులు మల్లెల. రాజశేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం శృంగేరి మఠం జ్యోతిష్య శాస్త్ర పండితులు ఫణి శశాంకశర్మ నేతృత్వంలో సామూహిక లక్ష కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులు సామూహిక దీపోత్సవాన్ని ప్రదర్శించారు.

పాణ్యం: కార్తీక పౌర్ణమి పురష్కరించుకుని శుక్రవారం శైవ క్షేత్రాలు కిటకిటలాడాయి. మండల కేంద్రం పాణ్యంలోని వీరనారాయణ స్వామి ఆలయంలో జ్వాల తోరణం నిర్వహించారు. మహిళలు ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలగించారు. అలాగే భృంగీశ్వర స్వామి ఆలయంలో హైందవశక్తి ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి వేడుకలు వైభవంగా జరిపారు. 40 అడుగుల పొడవు, 20అడుగు వెడల్పుతో మహాశివలింగ ఆకారాన్ని ఏర్పాటు చేసి మహిళలు కార్తీక దీపాలు వెలగించారు.

భోగేశ్వరంలో భక్తులతో కార్తీక సందడి



ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగిస్తు మహిళలు

గడివేముల: మండల పరిధిలోని గడిగరేవుల సమీపంలో వెలసిన దుర్గాభోగేశ్వరాలయం శుక్రవారం భక్తులతో కళకళలాడింది. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు భోగేశ్వరానికి తరలివచ్చారు. పంచకోనేర్లలో స్నానం ఆచరించిన భక్తులు దీపాలను వెలిగించారు. ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చన పూజలు భక్తిశ్రద్ధల తో నిర్వహించారు. ఆలయ విశిష్టతను ప్రధాన అర్చకులు శ్యాంసుందరశర్మ భక్తులకు వివరించారు. దుర్గాభోగేశ్వర స్వామి కల్యాణోత్సవం కనులపండువగా జరిగింది. భక్తులకు కాశీరెడ్డినాయన ఆశ్రమం, ఆర్యవైశ్య సత్రాలలో భోజన సౌకర్యం కల్పించారు. అనంతరం గడిగరేవుల గ్రామంలో స్వామివారికి గ్రామోత్సవం నిర్వహించారు.



వీర నారాయణస్వామి ఆలయంలో జ్వాలా తోరణాన్ని దర్శించుకుంటున్న భక్తులు



స్వామివారి ఉత్సవమూర్తులకు పూజలు చేస్తున్న అర్చకులు

భక్తిశ్రద్ధలతో సాముహిక వడిబియ్యం

పాణ్యం: మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీవల్లి సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయం శుక్రవారం భక్తులతో కిటకిటలాడింది. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని నిర్వహించిన సామూహిక వడిబియ్యం కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య సాగింది. సంతాన కలుగని మహిళలు పెద్దఎత్తున తరలివచ్చి వడిబియ్యం కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి సంతానప్రాప్తి కలుగాలని ప్రార్థించారు. అర్చకులు ప్రతి మహిళలు చీరె, గాజులు, పువ్వులు, వడి బియ్యం అందించారు.



మహిళలకు చీరలు అందిస్తున్న అర్చకులు నారాయణస్వామి, శరభయ్య స్వామి

ప్రకృతి వ్యవసాయాన్ని అలవర్చుకోవాలి



భూమిలో తేమ శాతాన్ని పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారిణి వరలక్ష్మి

కోడుమూరు రూరల్ : ప్రకృతి వ్యవసాయాన్ని అలవర్చుకోవాలని జిల్లా వ్యవసాయాధికారిణి వరలక్ష్మి సూచించారు. గూడూరు మండలంలోని కె.నాగలాపురం, పెంచికలపాడు గ్రామాల్లో రైతులు చేస్తున్న ప్రకృతి వ్యవసాయాన్ని శుక్రవారం ఆమె పరిశీలించారు. పత్తి, కంది పంటలలో నేల నాణ్యత, తేమ శాతాన్ని పరిశీలించి సూచనలు చేశారు. రసాయనిక ఎరువులు వాడిన పంటలు, నేల నాణ్యతలో గల తేడాలకు రైతులకు వివరించారు. ప్రకృతి వ్యవసాయంతో మంచి దిగుబడులు వస్తాయని, నేల మంచిగా ఉండడంతో పాటు నీరు ఇంకే సామర్థ్యం ఎక్కువగా ఉంటుందని వివరించారు. అనంతరం ఆమె పెంచికలపాడులో సీసీఐ కేంద్రాన్ని సందర్శించి పత్తి కొనుగోళ్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీసీఎన్ఎఫ్ డీపీఎం చంద్రశేఖర్, ఏఈఓ లక్ష్మినారాయణ, ఐసీఆర్‌పీ మహేశ్వర రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ రఘునాథ్‌రెడ్డి

కోడుమూరు రూరల్: గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా కృషి చేయాలని జెడ్పీటీసీ సభ్యుడు రఘునాథ్‌రెడ్డి సూచించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు జెడ్పీటీసీతోపాటు ఎంపీపీ గాడి రూతమ్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా ప్రజలకు అవసరమైన పనులను గుర్తించి వాటిని సత్వరమే చేపట్టాలన్నారు. అనంతరం శిక్షకుడు ఈఓ అజయ్‌భాస్కర్ అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ కృష్ణారెడ్డి, ఈఓఆర్డీ మంజుల, ఏపీఓ మోదీన్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

సమాజాభివృద్ధిలో గ్రంథాలయాలు కీలకం



పుస్తక ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం



విద్యార్థులతో గ్రంథాలయ అధికారిణి భాగ్యలక్ష్మి

గడివేముల: సమాజాభివృద్ధిలో గ్రంథాలయాలు పాత్ర కీలకమని గ్రంథాలయాధికారి వెంకటేశ్వర రెడ్డి పేర్కొన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్థానిక కార్యాలయంలో పుస్తకాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాల ద్వారా ప్రజలు, విద్యార్థులు ఎంతో జ్ఞానాన్ని పొందవచ్చన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సంజీవ రెడ్డి, రాజరాజేశ్వరి స్కూల్ హెచ్ఎం రాఘవేంద్ర, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

పాణ్యం: ప్రతిఒక్కరూ పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని గ్రంథాలయ అధికారి భాగ్యలక్ష్మి సూచించారు. గ్రంథాల వారోత్సవాల్లో భాగంగా రెండవ రోజు శుక్రవారం విద్యార్థులతో ఆమె పుస్తక పఠనం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అవసరమైన మేరకే ఉపయోగించుకోవాలన్నారు. పుస్తక పఠనం ప్రయోజనాలను వివరించారు. ప్రతి పుస్తకం గ్రంథాలయంలో అందుబాటులో ఉంటాయని, సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.

టీకా... జీవితాంతం రక్ష!

- ఉచితంగా తల్లీబిడ్డకు వ్యాధినిరోధక టీకాలు
- ప్రతి బుధ, శనివారాల్లో వ్యాక్సిన్



గడివేములలో చిన్నారికి టీకా వేస్తున్న వైద్య సిబ్బంది

గడివేముల: వ్యాధుల నుంచి జీవితాంతం రక్షణ పొందాలంటే వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించాలి. గర్భిణుల నుంచి అప్పుడే పుట్టిన చిన్నారుల వరకూ ప్రభుత్వం సూచించిన సమయాల్లో టీకాలు వేయిస్తే వ్యాధులు దరిచేరకుండా ఆరోగ్యకరమైన జీవితం గడపొచ్చు. అయితే గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సరైన అవగాహన లేక టీకాలు వేయించుకోవడం లేదు. దీంతో వివిధ రకాల వ్యాధుల కు గురవుతూ ఇబ్బందులు పడుతూనే ఉన్నా రు పేదలు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న వ్యాధినిరోధక టీకాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లోనూ ప్రతి బుధ, శనివారాల్లో గర్భిణులు, చిన్నారులకు ఉచితంగా వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్నారు. అయి తే అవగాహన రాహిత్యంతో పేదలు అనారో గ్య సమస్యలకు గురుతున్నారు. మండల కేంద్రమైన గడివేముల, తలముడిపి పీహెచ్‌సీల తో పాటు 14 వైఎస్సార్ క్లినిక్ టీకాలు వేస్తున్నారు.

వ్యాక్సిన్ ఇలా వేయించాలి ...

☛ గర్భిణీగా నిర్ధారణ అయిన మూడు నెలలు నిండిన తర్వాత ఒక టీటీ ఇంజెక్షన్, అనంతరం నెల రోజుల వ్యవధిలోనే మరొకటి వేయాలి. వీ టితో పాటు ఐరన్ ఫోలిక్, కాల్షి యం టాబ్లెట్లు ఇస్తారు. ప్రసవం అనంతరం ఐరన్ టాబ్లెట్స్ ఇస్తారు.

☛ అప్పుడే పుట్టిన చిన్నారికి 24 గంటల వ్యవధిలో పోలియో చుక్కలు, హెపటైటిస్-బీ డోసు వేయించాలి.వీటితో పోలియో,పచ్చ కామెర్ల వ్యా.దుల నుంచి రక్షణ లభిస్తుంది. 14 రోజుల వ్యవధిలో క్షయ రాకుండా బీసీజీ టీకా వేయించాలి. 6,14 వారాల్లో ఐపీవీ చుక్కలు వేయించాలి.

☛ 6, 10, 14 వారాల వ్యవధిలో పోలియో చుక్కలు, పెంటా వాలెంట్ వేయించాలి. వీటివల్ల కోరింత దగ్గు, కంఠ సర్పి, ధనుర్వాతం, మెదడు వాపు, పచ్చకామెర్లు వంటి వ్యాధుల నుంచి చిన్నారిని కాపాడుకోవచ్చు.

☛తొమ్మిది నెలల నుంచి 12 నెలల వ్యవధిలో తట్టు వ్యాధి రాకుండా మీజిల్స్, కంటి, చర్మ వ్యాధులు రాకుండా విటమిన్-ఏ చుక్కలు వేయించాలి. తొమ్మిది నెలల నుంచి ఐదేళ్ల వయసు ప్రతి ఆరు నెలలకు ఒకసారి విటమిన్-ఏ చుక్కలు మొత్తం తొమ్మిది డోసులు వేయించాలి.

☛ పసిపిల్లలకు 16 నెలల నుంచి 24 నెలల వ్యవధిలో బూస్టర్ డోసుగా డీపీటీ, మీజిల్స్, విటమిన్-ఏ ఓపీని వేయించాలి.

☛ చిన్నారులకు ఐదేళ్ల పూర్తయ్యాకా డీపీటీ డోసు వేయిం చాలి. 10, 16 సంవత్సరాలు పూర్తయ్యాక టెట్నా స్(టీటీ) చేయించాలి.

టీకాలు తప్పనిసరి



గర్భిణులు, చిన్నారులకు నిర్దేశించిన సమయంలో వ్యాధి నిరోధక టీకాలు బాధ్యతగా వేయించుకోవాలి. వీటివల్ల ప్రాణాంతక వ్యాధుల నుంచి చిన్నారులను కాపాడుకోవచ్చు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ వైద్యశాలలో అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలి. గ్రామీణ ప్రాంత ప్రజలకు టీకాలపై అవగాహన కల్పిస్తున్నాం. టీకాలు వాడటం వలన పిల్లలు ఆరోగ్యంగా ఉంటారన్నారు.

– డాక్టర్ కిరణ్, వైద్యుడు, గడివేముల పీహెచ్‌సీ

పేదలందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

కోడుమూరు రూరల్ : పేదలందరికీ ప్రభుత్వం ఇంటి స్థలాలతోపాటు గృహాలు నిర్మించి ఇచ్చేంత వరకు పోరాటం సాగిస్తామని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కృష్ణ హెచ్చరించారు. కోడుమూరు, గూడూరు మండలాల్లోని గ్రామాల్లో శుక్రవారం సీపీఐ నాయకులు పర్యటించారు. పేదల నుంచి ఇంటి స్థలాలకు సంబంధించిన దరఖాస్తులను సేకరించారు. ఈ సందర్భంగా క్రిష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు 18న మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు క్రిష్ణ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు శేషుకుమార్, సీపీఐ మండల కార్యదర్శి శ్రీనివాసులు, నాయకులు రాజు, లక్ష్మన్న, గుండెప్ప పాల్గొన్నారు.

వర్కూరులో.....

ఇల్లు లేని పేదలందరికి ఇళ్ల స్థలాలు, ఇండ్లు కేటాయించాలని కోరుతూ ఈనెల 18న గ్రామ సచివాలయాల ముందు నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి రాజు ప్రజలను కోరారు. శుక్రవారం మండలంలోని వర్కూరు గ్రామంలో సీపీఐ నాయకులు ప్రజలతో కలిసి ధర్నాకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రంగస్వామి, సీపీఐ నాయకులు రాముడు, మునిస్వామి, వీరాంజనేయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.